క్లుప్తంగా

సామూహిక అక్షరాభ్యాసం



జ్ఞాన సరస్వతి ఆలయంలో నిర్వహిస్తున్న సామూహిక అక్షరాభ్యాసం

సాలూరు: పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఆవరణలో గల జ్ఞానసరస్వతి ఆలయం లో వసంతి పంచమి సందర్భంగా గురువారం సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రులు, బంధువుల రాకతో ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది. చిన్నారులతో అర్చకులు, తల్లిదండ్రులు శాస్త్రోక్తంగా అక్షరాలు రాయించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



చికిత్స పొందుతున్న సంతోష్‌కుమార్, సూర్యకాంతం

పార్వతీపురం: పార్వతీపురం పట్టణం సమీపంలోని నర్సిపురం విజయబ్యాంకు సమీపంలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో గురువారం ఇద్దరు గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. బాడంగి మండలం వాడాడ గ్రామానికి చెందిన కాకినాడ సంతోష్‌కుమార్, కాకినాడ సూర్యకాంతంలు కోమటిపల్లిలో పెండ్లికార్డులు పంచి పార్వతీపురం ద్విచక్రవాహనంపై వస్తుండగా పార్వతీపురం నుంచి సీతానగరం వెళ్తున్న కారు, వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారిద్దరి కాళ్లూచేతులకు బలమైన గాయాలయ్యాయి. ఈ మేరకు స్థానికులు 108 వాహనంద్వారా పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై ఆస్పత్రి ఔట్‌పోస్టు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


లక్ష్మీనృసింహస్వామికి తమలపాకులతో అర్చన



లక్ష్మీనృసింహస్వామికి పూజలు చేస్తున్న అర్చకుడు శ్రీనివాసాచార్యులు

సీతానగరం: మండలకేంద్రంలోని సువర్ణముఖినది ఒడ్డున వేంచేసిన లక్ష్మీనృసింహ స్వామిని తమలపాకులతో గురువారం అర్చించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పి.శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ తమలపాకులు, తులసీదళాలు, పూలతో లక్ష్మీనృసింహ స్వామివారిని అలంకరించి అర్చించినట్లు చెప్పారు. స్వామివారికి ప్రీతికరమైన గురువారం రోజున ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం, మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు రావడం ఆనవాయితీగా వస్తోందన్నారు. స్వామివారిని వేలాదిమంది భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు చేశారని చెప్పారు. భక్తులు మాట్లాడుతూ స్వామివారిని పూజించడానికి దూర ప్రాంతాలనుంచి వచ్చామని తెలియజేశారు. పూజల్లో పాల్గొనే భక్తులందరికీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.


గాయత్రి పీఠంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

కురుపాం: వసంత పంచమి సందర్భంగా స్థానిక మాతా భగవతీదేవీ గాయత్రి శక్తిపీఠంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులతో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, అన్నసమారాధన కార్యక్రమాలు చేపట్టారు.

నక్కలపేటలో అక్షరాభ్యాసం



చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

పాలకొండ రూరల్: సరస్వతీదేవి జన్మదినం పురస్కరించుకుని, స్థానిక నక్కలపేటలోని సరస్వతీ ఆలయంలో వసంత పంచమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు దంపతులు తమ చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అర్చకులు పత్రి శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

పార్వతీపురం టౌన్: గణతంత్ర దినోత్సవాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. పార్వతీపురం డీఎస్పీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, వైఎస్సార్‌సీపీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గణ తంత్ర దినోత్సవాన్ని నిర్వహించి జాతీయ సమైక్యతను చాటిచెప్పారు. జిల్లాలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ దృశ్యాలిలా ఉన్నాయి.



పార్వతీపురం టౌన్: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు



పార్వతీపురం టౌన్: డీఎస్పీ కార్యాలయం ఆవరణలో జెండాకు గౌరవ వందనం చేస్తున్న డీఎస్పీ సుభాష్



పార్వతీపురం టౌన్: ఎస్‌వీడీ కళాశాలలో జెండా వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చలపతిరావు



బలిజిపేట: ఎంపీడీఓ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీడీఓ భానుమూర్తి



బలిజిపేట: తహసీల్దార్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేసిన డీటీ రత్నకుమారి



సీతానగరం: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఎన్వీ రమణ



సీతానగరం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ బి.కృష్ణమహేష్‌రెడ్డి



మక్కువ: ఎంపీడీవో కార్యాలయం ఎదుట మహాత్మా గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



సాలూరు: పూలమాల వేసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బద్నాన ప్రమీల, జెడ్పీ వైస్ చైర్మన్ కొరజన్ని సింహాచలం



పార్వతీపురం టౌన్: వృద్ధమిత్ర కోఆర్డినేటర్ కృష్ణమూర్తిని సత్కరిస్తున్న మాజీ సైనికులు



పార్వతీపురం టౌన్: మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి



పార్వతీపురం టౌన్: ఐటీడీఏ కార్యాలయంలో ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్



పార్వతీపురం: అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసిన మున్సిపల్ వైస్‌చైర్మన్ గున్నేశ్వరరావు తదితరులు



సీతానగరం: ఆర్‌సీహెచ్‌లో జతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వైద్యాధికారులు శిరీష, అరుణకుమారి



సాలూరు: పట్టణ స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాసరావు



సాలూరు: మండల పరిషత్ కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేస్తున్న ఎంపీడీఓపార్వతి



సాలూరు: మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరి

ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి ఇంటి వద్దనే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల పక్షాన నిలుస్తున్నారన్నారు. పార్వతీపురం మండలంలోని పుట్టూరు గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జోగారావు గడపగడపకు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు తీరును వివరించిన ఎమ్మెల్యే జోగారావు లబ్ధిదారులకు అందుతున్నాయో? లేదా తెలుసుకునేందుకు వచ్చామని వివరించారు. లబ్ధిదారులు సంతృప్తి చెందడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పార్టీలు, కులాలు, వర్గాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు.

ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు

రాష్ట్రప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో అందజేస్తోందని తెలిపారు. సచివాలయానికి రూ.20లక్షల నిధులను ప్రభుత్వం కేటాయించిందని, వాటి ద్వారా పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఏదోఒక సంక్షేమ పథకం అందజేస్తూ పేదల అభివృద్ధికి అండగా నిలుస్తుందన్న ప్రభుత్వం తీరును ఓర్వలేక టీడీపీ, జనసేన నాయకులు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వలంటీర్లపై బురద చల్లడం సరికాదని, వలంటీర్లు చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఏఎంసీ చైర్మన్ భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ సిద్ధా జగన్నాథరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు ,కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు



గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు

పేదల సొంతింటి కల సాకారం

పేదప్రజల సొంతింటి కలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సాకారం చేసిందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామంలోని జగనన్న కాలనీలో గురువారం జరిగిన నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి నూతన గృహ ప్రవేశం గావించిన అనంతరం లబ్ధిదారుల కుటుంబాన్ని ఆశీర్వదించి నూతన గృహంలో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బలగ రెవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీలు సిద్ధాజగన్నాథ రావు, పి.శంకర్రావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, సర్పంచ్ బోను రామినాయుడు, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానికప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

పాలకొండ రూరల్: మండలంలోని ఎల్.ఎల్.పురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. సర్పంచ్ ద్వారపూడి కుమార్ మాట్లాడుతూ చదువుల తల్లి అయిన సరస్వతీదేవి విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలన్నారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయప్రదం, ఉపాధ్యాయులు సురేష్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట

పాలకొండ రూరల్: మండలంలోని అంపిలి గ్రామ రామాలయంలో సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అంతకుముందు అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద శర్మ, హరిచంద్ర పాడి నేతృత్వంలో కలశపూజ, పూర్ణాహుతి, గోపూజ, ప్రాణ ప్రతిష్ట చేసి, విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమం చూసేందుకు భక్తులు పోటీపడ్డారు.



సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహాన్ని తీసుకువస్తున్న భక్తులు

శరవేగంగా సచివాలయ భవన నిర్మాణం



సచివాలయ స్లాబ్ పనులు

భామిని: మండల కేంద్రంలో రెండో సచివాలయ భవన నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. గురువారం పీఆర్ ఏఈఈ జి.గౌరీశంకర్ పర్యవేక్షణలో స్లాబ్ పనులు జరిగాయి. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకువస్తామని ఏఈఈ తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పాలకొండ రూరల్:

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు ఎస్‌ఐ బి.శివప్రసాద్ సూచించారు. పాలకొండ-వీరఘట్టం రోడ్డులో పోలీసులు గురువారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పరిమితికి మించి ప్రయాణికులతో అటువైపుగా వస్తున్న ఆటోను ఆపి, డ్రైవర్‌కు అపరాధ రుసుం విధించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. అధిక లోడు, పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలతో బయటకు వచ్చేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, సీ-బుక్‌లు, పొల్యూషన్ వంటి ధ్రువపత్రాలు వెంట తీసుకురావాలన్నారు.

గుచ్చిమిలో బంగారమ్మ విగ్రహ ప్రతిష్ఠ





గుడిలో కొలువైన బంగారమ్మ పేరంటాలు బంగారమ్మగుడి వద్ద జరుగుతున్న యాగం

సీతానగరం: మండలంలోని గుచ్చిమి గ్రామంలో వేదపండితుడు కర్రి వెంకటరమణ పంతులు ఆధ్వర్యంలో నిర్మించిన బంగారమ్మ పేరంటాలు గుడిలో విగ్రప్రతిష్ఠ జరిగింది. మూడు రోజులుగా పేరంటాలు గుడి ప్రతిష్ఠ మహోత్సవాలు జరుగుతుండంగా గురువారం యాగపూజలు నిర్వహించి పేరంటాలు విగ్రహాన్ని గుడిలో ప్రతిష్ఠించారు. ఈ మేరకు అర్చకుడు కర్రి వెంకటరమణ మాట్లాడుతూ తమ ఇలవేల్పు బంగారమ్మ పేరంటాలు గుడి నిర్మించాలని సంకల్పించి లోకకల్యాణార్థం గుడి ప్రతిష్ఠ మూడు రోజులు గావించి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని వివిధగ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలకు పేరంటాలు ఆశీస్సులు అందివ్వాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో అర్చకుడు కర్రి వెంకటరమణ కుటుంబసభ్యులు, సాయిసేవకులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుపనులు వేగవంతం చేయాలి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

- ఎమ్మెల్యే జోగారావు

సీతానగరం: మండలంలో కొత్తగా మంజూరుచేసిన తామరఖండి పంచాయతీ రేపటివలస, రంగంపేట రోడ్డు పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జోగారావు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆయన పార్వతీపురం మండలం పులిగుమ్మి జంక్షన్ నుంచి తామరఖండి పంచాయతీ రేపటివలస గ్రామానికి వేస్తున్న బీటీరోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీర్ఘకాలంగా మట్టి రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్నామని, వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వాపోయారన్నిరు. ఆయాగ్రామాల ప్రజలు తమదృష్టికి సమస్యలు తెలియజేయగా రోడ్ల దుస్థితిని పరిశీలించి సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహాకమిటీ మండల అధ్యక్షుడు పి.ఈశ్వరనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, అరకు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ కార్యదర్శి వెంపలి గుర్రాజు, ఎం.మన్మథరావు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం సహాయం

పార్వతీపురం టౌన్: మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ పడుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. గురువారం భారత మాజీ సైనికుల సంక్షేమ సంఘం, పార్వతీపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సైనికులు, కౌన్సిలర్ సభ్యులు కోరాడ నారాయణరావు, జాయింట్ సెక్రటరీ, జిల్లా మాజీ సైనికులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.